

# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
శనివారం | 18 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 8


# శివరాత్రి ఉత్సవాలకు 'సోమేశ్వరాలయం' సిద్ధం

**– పూర్వీకుల నుండి ఇష్టదైవంగా కొలుస్తున్న చుట్టుపక్క ప్రాంతాల ప్రజలు**
**– మహిమగల స్వామి అని భక్తుల నమ్మకం**





**కొత్తగూడెంచ ఫిబ్రవరి 17 (మనంప్రతినిధి) :** చుట్టూ అర్ధ చంద్రాకారంలో ఉన్న ఎత్తైన నిలువెత్తు గుట్టలు, పచ్చని అడవితో ఆహ్లాదకర వాతావరణంలో బేతాళపాడు గ్రామానికి ఆనుకొని ఉన్న గుట్ట వద్ద వెలిసిన సోమేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ముస్తాబవుతోంది. పూర్వకాలం నుండి ఈ ప్రాంత ప్రజలు ఇక్కడ వర్షాలు పడకపోతే సోమేశ్వర స్వామిని పూజించి మొక్కులు తీర్చుకుంటే వర్షాలు పడతాయని ప్రతీతి. బేతాళ పాడు గుట్ట ప్రారంభం నుంచి కొంత ఎత్తు ఎక్కిన తరువాత పచ్చని అడవి నడుమ, ప్రకృతి రమణీయత మధ్య స్వయంభుగా స్వామి వెలిశారని ఇక్కడ ప్రజలు పూర్వికులు తెలిపారు. ఇక్కడ ఆలయం వద్ద సహజ సిద్ధంగా నీటి ఊట ఊరుతూనే ఉంటుంది. ఎంతటి ఎండాకాలం అయినా సరే ఇక్కడ నీరు ఇంకిపోవడం ఇంతవరకు చూడలేదని ఇక్కడీ ప్రజలు చెపుతున్నారు.

సహజంగా ఊరుతున్న నీటి చలమ వద్ద ఉన్న 'పరుపు బండ' ఉంటుంది. వర్షాలు పడని సందర్భంలో, ఈ ప్రాంత భక్తులు ఈ నీటి ఊట వద్ద ఉన్న పరుపు బండ వద్దకు వచ్చి నాలికతో పరుపుబండను స్పృశించిన మీదట తప్పకుండా వర్షాలు పడతాయని భక్తుల విశ్వాసం. ఇంతటి మహిమగల సోమేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహిస్తారు.

**ఇక్కడి స్వామి స్వయంభుగా వెలిశారు.**
**– బేతాళుపాడు గ్రామ సర్పంచ్ గుగులోత్ రాందాస్**

బేతాళ పాడు గ్రామానికి అనుకుని ఉన్న నిలువెత్తు గుట్టల మధ్యలో వెలసిన సోమేశ్వర స్వామి స్వయంభుగా వెలిశారని, తమ పూర్వీకులు చెప్తారని, చాలా కాలం క్రితం ఇక్కడ విగ్రహం ఏర్పడిన మీదట ఆలయం కట్టించి విగ్రహాన్ని ఆలయంలో ప్రతిష్టించారని, విగ్రహ సమీపంలో నీటి ఊట నిరంతరం ఊరుతూనే ఉంటుందని స్వచ్ఛమైన నీరు అన్ని కాలాలపాటు అందుబాటులో ఉంటుందని, ముఖ్యంగా వేసవికాలంలో సైతం నీటి ఊట జల ధారలు నిత్యం కిందికి ప్రవహిస్తూనే ఉంటాయని సర్పంచ్ రాందాస్ తెలిపారు. ఆలయం దిగువన 2020 21లో అత్యంత సుందరంగా పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ పల్లె ప్రకృతి వనానికి సహజ సిద్ధంగా ఊరుతున్న ఊట నీటినే మొక్కలకు వాడుతున్నామని, గుట్ట ఎగువ ప్రాంతంలో ఉన్న నీటి ఊట నుండి పైపులు ఏర్పాటు చేసి నీటిని పల్లె ప్రకృతి వనంలో మొక్కలకు సరఫరా చేస్తున్నామని రాందాస్ తెలిపారు. సహజ సిద్ధంగా ఏర్పడిన స్వయంభూ సోమేశ్వర ఆలయానికి సమీపంలో ఆహ్లాదకరమైన వాతావరణం కలిగించేందుకు పల్లె ప్రకృతి వనాన్ని అత్యంత సుందరంగా అరుదైన మొక్కలతో ఏర్పాటు చేసినట్లు రాందాస్ తెలిపారు. ప్రతి సంవత్సరం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమేశ్వర ఆలయం వద్ద వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకుంటారని రామ్ దాస్ తెలిపారు.



కేసీఆర్ జన్మదినం సందర్భంగా రక్తదానం చేస్తున్న బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, యువజన అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణ చైతన్య వార్త (4లో)



**శీనన్నని విమర్శించడమంటే సూర్యుని మీద ఉమ్మి వేసినట్టే**

5 లో

# ఉపాధిహామీ పనులు వేగంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 17(మనం ప్రతినిధి) :** ఉపాధిహామి పథకం ద్వారా చేపట్టిన సిసి రోడ్లు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో సిసి రోడ్లు నిర్మాణపనులు, మన ఊరు – మనబడి కార్యక్రమంలో ఉపాధి హామి పథకం ద్వారా చేపట్టిన పనుల ప్రగతిని డిఆర్డిఓ,పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 39.08 కోట్లవ్యయంతో 697 పనులు చేపట్టామని, ఇప్పటి వరకు 6.57 కోట్లు విలువగల 148 పనులు ప్రారంభమయ్యాయని, 88లక్షల విలువ గల 22 పనులు పూర్తయినట్లు చెప్పారు. మిగిలిన అన్ని పనులను మార్చి 15 నాటికి పూర్తి చేయాలనిచెప్పారు. పంచాయతీరాజ్ సబ్ డివిజన్ వారిగా జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణ పనులు అలాగే ఎప్లైఓలు జనరేష్ప్రతి రోజు నివేదికలు అందచేయాలని స్పష్టం చేశారు. ఉపాధిహామి పథకంలో చేపట్టిన మన ఊరు – మనబడి పనులుపూర్తి చేయాలని, పనుల్లో వేగం పెంచాలని చెప్పారు. నిర్మాణం పూర్తయిన సిసి రోడ్లుకు ఇరువైపులా మట్టితోనింపాలని, రోడ్డుకు సమానంగా లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నట్లు చెప్పారు. తెలంగాణకు క్రీడాప్రాంగణాలు ఏర్పాటుపై మండల వారిగా నివేదికలు అందచేయాలని డిఆర్డిఓకు సూచించారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ మధుసూదన్ రాజు, భద్రాచలం డివిజన్ పంచాయతీరాజ్ ఈఈ మంగ్యా, డిఈలురామక్రిష్ణ, సత్యనారాయణ, వేణుగోపాల్, సైదులురెడ్డి, రాజేశ్వరావు, రమేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ పథకాల అమలు తీరుపై కలెక్టర్లతో 'సిఎస్' వీడియో కాన్ఫరెన్స్**

జి ఓ నెం. 76లో పెండింగ్ ఉన్న 83 ధరఖాస్తులు వివచారణ ప్రక్రియను సోమవారం వరకు పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. హైదరాబాద్ నుండి గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కంటివెలుగు, జిఓ నెం. 76, 58, 59, 118, తెలంగాణకు హరితహారం, పోడు పట్టాలు, రెండు పడక గదుల ఇండ్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 93 గ్రామ పంచాయతీలు, 36 వార్డుల్లో కంటివెలుగు క్యాంపులు నిర్వహించామని చెప్పారు. ఇప్పటి వరకు 1,23,499 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. ఇప్పటి వరకు 34521 మందికి రీడింగ్ కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. ప్రిస్కిప్షన్ అద్దాలు అవసరమైన వారి వివరాలు పోర్టల్ లో అప్లోడ్ చేశామని ఆయన తెలిపారు. జిల్లాలో జీవో నెం 76 ప్రకారం 12948 దరఖాస్తులు ఇంటి స్థలాలు క్రమబద్ధీకరణకు విచారణ ప్రక్రియ పూర్తి చేశామని, మిగిలిన 83 దరఖాస్తులు సోమవారం వరకు పూర్తి చేస్తామని చెప్పారు. రెండు పడక గదులు ఇళ్ల లబ్దిదారుల వివరాలను పోర్టల్ లో అప్లోడ్ చేసేందుకు క్షేత్రస్థాయిలో విచారణ ప్రక్రియ నిర్వహణకు టీములు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. వేసవిలో మొక్కలు సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. రానున్న తెలంగాణకు హరితహారంలో మొక్కలు నాటేందుకు అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాల్టీలలో మొక్కలు పెంపకానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. జిల్లాలో విచారణ ప్రక్రియ పూర్తయిన పోడు దారులకు పట్టాలు జారీ చేసేందుకు 44 వేలు పాసు పుస్తకాలు ప్రింటింగ్ ప్రక్రియ జరుగుతున్నదని చెప్పారు. ప్రింటింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో కంటివెలుగు కార్యక్రమాలు, పోడు సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అభినందించారు. కంటి వెలుగు కార్యక్రమం బాగా జరుగుతున్నదని, ఇదే స్ఫూర్తితో నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం నిర్వహించి కంటి సమస్యలకు పరిష్కారం లభించే విధంగా కృషి చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇల్లందు అటవీశాఖ అధికారి నీరజ కుమార్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష, డిఆర్ అశోకచక్రవర్తి, కొత్తగూడెం ఆర్డీఓ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ఆధ్వర్యంలో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

## ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు పండ్లు పంపిణీ



**ఇల్లందు ఫిబ్రవరి 17 (మనం న్యూస్):** ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఇల్లందు పట్టణంలో పూర్తిగా పండుగ వాతావరణం నెలకొంది..ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ఆద్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా కేకు కట్ చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ తెలియజేశారు.. అనంతరం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు పండ్లు బ్రెడ్ ఎమ్మెల్యే బానోత్ హరి ప్రియ నాయక్ స్వయంగా అందజేశారు..ఇల్లందు పట్టణంలోని స్థానిక జెకె కాలనీ గ్రౌండ్ నందు అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ప్రారంభించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది..ఈ సందర్బంగా ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతు ముఖ్య మంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ ,ఇల్లందు మున్సిపల్ వైస్ సయ్యద్ జానీ పాషా, ఇల్లందు (ఎస్ హెచ్ ఓ) సి ఐ, బానోత్ రాజు నాయక్, జిల్లా రైతుబంధు సభ్యులు పులిగండ్ల మాధవరావు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఇల్లందు ఉపాధ్యక్షులు ఎస్ రంగనాథ్, వైద్య సిబ్బంది సూపర్డెంట్ డాక్టర్ పి.శిరీష్ కుమార్, అర్ ఏం ఓ డాక్టర్ హర్షవర్ధన్,డెంటిస్ట్ డాక్టర్ పి సాయి చరిష్మా, హెడ్ నర్స్ జగదాంబ,సూపర్వైజర్ జగదీష్, లాబ్ టెక్నీషియన్ రాజేష్, ఆశా వర్కర్స్. వైద్యశాల సిబ్బంది, ఇల్లందు పట్టణ ఇంచార్జ్ సుధీర్



తోత్ల( బబ్లూ), మనోహర్ తివారి .ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, 11వ వార్డు కౌన్సిలర్ చెరుపల్లి శ్రీనివాస్, ఇల్లందు మండల ఇంచార్జ్ యలమద్ది రవి, ఇల్లందు మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, మహిళా కమిటీ, అధికార ప్రతినిధి పివి కృష్ణారావు,బీఆర్ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి సోషల్ మీడియా ఇన్చార్జి గిన్నారపు రాజేష్, యువజన నాయకుడు సోషల్ మీడియా ఇన్చార్జి ఎంటెక్ మహేందర్, ఇల్లందు పట్టణ కమిటీ, ఎస్ కే పాషా, రాచపల్లి శ్రీనివాస్, సనా రాజేష్, ఇల్లందు మండల యూత్ ప్రెసిడెంట్ నీలం రాజశేఖర్, ఇల్లందు పట్టణ, యువజన నాయకుడు, సోషల్ మీడియా ఇన్చార్జి సాతాల హరికృష్, పాలడుగు రాజశేఖర్, నెమలి నిఖిల్ , వివిధ ప్రజాప్రతినిధులు బీ ఆర్ ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతిపిత మన ముఖ్యమంత్రి కేసీఆర్

## – కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 17(మనంప్రతినిధి) :** తెలంగాణ జాతిపిత మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొత్తగూడెం ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం తెలంగాణ సీఎం కేసీఆర్ జన్మదిన పురస్కరించుకొని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నేతృత్వంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కొత్తగూడెం ఓల్ బస్ డిపో దగ్గర నుండి బస్టాండ్ వరకు వందలాది వాహనాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. సీఎం జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే వనమా భారీ కేకును కట్ చేసి, ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఎమ్మెల్యే వనమా ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ, రక్తదానం మరియు 5 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 3 వందల మందితో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ, తెలంగాణ జాతిపిత మన ముఖ్యమంత్రి కెసిఆర్ అని, రాబోయే రోజుల్లో దేశానికి ప్రధాని అవుతారని, దేశ్ కి నేత మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్యే వనమా తెలిపారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్, జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు



సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, రైతు సమన్వయ కమిటీ సభ్యులు, సర్పంచులు, వార్డు మెంబర్లు, డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు ,కార్యకర్తలు, టీబీజీకేస్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ వివిధ కమిటీల సభ్యులు, అభిమానులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కిన్నెరసాని నీటి సరఫరాను పునరుద్ధరించాలి

## – సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట వినూత్న నిరసన

**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 17 (మనంప్రతినిధి):** కొత్తగూడెం ప్రజల గొంతెండుతున్నా మున్సిపల్ అధికార యంత్రాంగం, అధికార పక్షం సందించదా అని సిపిఐ కొత్తగూడెం మున్సిపల్ పక్ష నాయకులు వై.శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ ప్రజలకు కిన్నెరసాని నీటి సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ సిపిఐ పక్ష కౌన్సిలర్లు, పలువురు నాయకులు శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట వినూత్న రీతిలో నిరసన వ్యక్తంచేశారు. ప్ల కార్డులు ప్రదర్శిస్తూ ఖాళీ కుండలతో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు, అధికారులు, అధికారపక్షం నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా నినాదాలు తెలిపారు. ఈ సందర్భంగా



శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపల్ ప్రజలకు ఉన్న ఎకైక నీటి వనరు కిన్నెరసాని నీటి సరఫరా పథకాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవడంలో అధికారులు, అధికారపక్షం పూర్తిగా విఫలమైందని, నెలలో కేవలం నాలుగైదు రోజులు మాత్రమే నీటి సరఫరా చేపడుతూ ప్రజలను నీటి కష్టాలకు గురిచేస్తున్నారని విమర్శించారు. పైపులైన్ల నిర్మాణం, మరమ్మత్తుల పేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వృదా చేస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదని, ఖర్చు చేస్తున్న ప్రజాధనం ఎవరి జేబుల్లోకి వెళుతుందని ప్రశ్నించారు.తక్షణమే కిన్నెరసాని నీటి సరఫరాను పునరుద్ధరించాలని, ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేపట్టాలని లేనిపక్షంలో ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్ల వినతిపత్రాన్ని కమిషనరుకు అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్, బోయిన విజయకుమార్, పి.సత్యనారాయణచారి, పట్టణ నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ అనుదీప్ ను మర్యాద పూర్వకంగా కలిసిన భద్రాచలం ఈఓ రమాదేవి



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 17(మనంప్రతినిధి) :** భద్రాచలం దేవస్థానం ఈఓగా విధులు నిర్వహించే అవకాశం రావడం ఎంతో అదృష్టమని దేవుని సేవ చేసే భాగ్యం కలగడం చాలా సంతోషమని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. గురువారం ఈఓగా పదవీ భాధ్యతలు చేపట్టిన రమాదేవి ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. అనుభవం కలిగిన అధికారి ఈఓగా రావడం శుభపరిణామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవమి, పుష్కర పట్టాభిషేక మహోత్సవాలున్నాయని వైభవంగా నిర్వహించుటకు చర్యలు చేపట్టాలని చెప్పారు. చేపట్టాల్సిన పనుల యొక్క టెండరు ప్రక్రియను పూర్తి చేయాలని చెప్పారు. పెద్దసంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని ఎలాంటి లోటుపాట్లు రాకుండా పకడ్బంది ఏర్పాట్లు చేయాలని చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సేవలు అందించి స్వామి వారి ఆశీర్వచనాలు, ప్రజల మన్ననలు పొందాలని ఆయన సూచించారు. అనంతరం స్వామి వారి ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు పొడిచేటి సీతారామానుజా చార్యులు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉపరితల బొగ్గు బావుల్లో కెసిఆర్ పుట్టిన రోజు వేడుకలు



**ఇల్లందు ఫిబ్రవరి 17 (మనం న్యూస్):** ఇల్లందు సింగరేణి జెకె 5 ఉపరితల గనుల్లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు టీబీజీకేఎస్ ఇల్లందు ఉపాధ్యక్షులు ఎస్.రంగనాథ్ ఆధ్వర్యంలో కార్మికులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ కార్మికులు వేణు కుమార్, బుచ్చి రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు కెసిఆర్ ని వారి ముందుచూపు కారణంగా ఈ రోజు సాగు త్రాగు నీటి రంగాలు, విద్యా ,వైద్యం సంక్షేమ ఫలాలు అంది రాష్ట ప్రజలు సంతోషంగా ఉన్నారని. సింగరేణి కార్మికులు కెసిఆర్ ను తమ గుండెల్లో పెట్టుకుంటారని డిపెండెంట్ ఉద్యో గాలు, వైద్య సదుపాయాలు, ఉచిత కరెంట్ సమ్మె కాలంలో జీతాలు, తెలంగాణ ఇంక్రిమెంట్ మూడు అదనపు పేయిడ్ హాలిడేస్ ఇచ్చిన ఘనత కెసిఆర్ దే నని. కెసిఆర్ నిండూ నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని, వారే మళ్ళీ మళ్ళీ ముఖ్యమంత్రి గా ఉండాలని. అలాంటి శక్తిని అవకాశాన్ని భగవంతుడు వారికి అందించాలని భగవంతుణ్ణి అమ్మవారిని కోరుకుంటున్నామని రంగనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో బ్రాంచ్ కార్యదర్శి జ్.వెంక్తెస్వర్లు, అవుల శ్రీనివాస్, అజీజ్,సతీష్,బుచ్చయ్య, రాజు, లింకన్, ప్రవీణ్ ప్రభార్, గౌస్,గిపి సింగ్, వెంకటేశ్వర్లు,రాజ్కుమార్, లక్ష మన్ రావ్, పర్వేజ్,రేవంత్,పొగాకు శ్రీను పాల్గొన్నారు.

# కేసీఆర్ జన్మదినం సందర్భంగా రక్తదానం

## (హెచ్–142)యూనియన్ ఆధ్వర్యంలో రక్తం సేకరణ



**పాల్వంచ టౌన్ ఫిబ్రవరి 17 మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి గౌరవ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్–142) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి రామారావు ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిభిరాన్ని కేటీపీయస్ విద్యుత్ కళా భారతి ఆడిటోరియం లో శుక్రవారం నిర్వహించారు కేటీపీస్ 7 వ దశ,56 దశల చీఫ్ ఇంజనీర్లు పాలకుర్తి వెంకటేశ్వరరావు,మేక ప్రభాకరరావు గారి చేతుల మీదుగా రిబ్బన్ కత్తిరించి రక్త దాన శిబిరం ను ప్రారంభించారు. అనంతరం అదే ప్రాంగణం లో మొక్కలను నాటి,కేక్ కట్ చేసారు. కేటీపీయస్ ఇంజనీర్లు,కెమిస్ట్స్,కార్మికులు, ఆర్టిజన్స్,కాంట్రాక్టు కార్మికులు, కాలేజీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని రక్త దానం చేసారు. ఏరియా హిస్పిటల్ భద్రాచలం,కొత్తగూడెం,పాల్వంచకు చెందిన వైద్యులు,సిబ్బంది పాల్గొని రక్తాన్ని సేకరించారు. వైద్యులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన యూనియన్ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో జాయింట్ సెక్రటరీ కనక దుర్గ మల్లేశ్వరి, డివిజనల్ ఇంజనీర్లు,టెక్నికల్,అసిస్టెంట్ కమాండెంట్ సి జంగయ్య,ఛీట.జీస్సార్ ట్రస్ట్ సభ్యులు అంజిబాబు,జోగారావు, (హెచ్–142) యూనియన్ నాయకులు వెంపటి వెంకటేశ్వర్లు,సత్య రాజ్ స్టీవెన్, షేక్ సయ్యద్, యం శివరాం,బి సుమన్,యం భాస్కర్,ఎర్రగడ్డ ప్రసాద్,చిన్న శ్రీను,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ జన్మదినాన్ని రైతు దినోత్సవంగా ప్రకటించాలి

**– ఎంపీ నామ క్యాంప్ ఆఫీస్‌లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు**
**– రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు**

**ఖమ్మం, ఫిబ్రవరి 17 (మనం బ్యూరో) :** ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మ దినాన్ని రైతు దినోత్సవంగా ప్రకటించాలని రైతు బంధు. ఖమ్మం జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సీఎం కేసీఆర్ జన్మ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి,కేసీఆర్ కు జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నల్లమల మాట్లాడుతూ ఇప్పటికే మాజీ ప్రధాని చరణ్ సింగ్ జన్మ దినాన్ని జాతీయ రైతు దినోత్సవంగా జరుపు తున్నారని, మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మ దినాన్ని కూడా రైతు దినోత్సవంగా ఏపీ ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. దేశంలోనే రైతు బాంధవునిగా పేరుగాంచిన సీఎం కేసీఆర్ జన్మ దినాన్ని కూడా సత్వరమే రైతు దినోత్సవంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించాలని నల్లమల కోరారు. రైతు పక్షపాతి అయిన కేసీఆర్ రైతుల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా వంటి సంక్షేమ పథకాలతో రైతులకు మరింత చేరువయ్యారని పేర్కొన్నారు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదంతో రైతును రాజు చేయాలనే మహా సంకల్పంతో బీఆర్ఎస్ ను స్థాపించారని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా గంగానది గమనాన్ని మార్చిన అపర భగీరథుడు కేసీఆర్ అని కొనియాడారు. అద్భుతమైన పాలన సంస్కరణలతో తెలంగాణాను అభివృద్ధి చేసి, దేశానికే దిక్సూచిగా చేశారని అన్నారు. తెలంగాణ నీటిపారుదల రంగం దేశానికి రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. కేసీఆర్ వల్ల నేడు



తెలంగాణ దేశానికి అన్నపూర్ణగా మారిందన్నారు. సాగునీటి పథకాలు, ప్రాజెక్టులతో తెలంగాణ సస్యశ్యామలం అయిందన్నారు. మూడేండ్లలోనే కాళేశ్వరాన్ని నిర్మించి, లక్షలాది ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నారని అన్నారు. కేంద్రంలో రైతు రాజ్యం తీసుకొచ్చేందుకు కేసీఆర్ చేస్తున్న అలుపెరగని పోరాటానికి మనమంతా మద్దతుగా నిలవాలని నల్లమల పిలుపునిచ్చారు. ఆయన సారథ్యంలో నవ భారత నిర్మాణానికి కంకణ బద్ధులం అవుదామని నల్లమల అన్నారు. కార్యక్రమంలో ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి కనకమేడల సత్యనారాయణ, టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, నాయకులు తన్నీరు రవి, గొడ్డేటి మాధవరావు, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేశ్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఐదు ఎకరాలు ఎలా సరిపోతాయి?

**– జిల్లావ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఏకకాలంలో స్థలాలు ఇవ్వాలి**
**– ముందుగా విధివిధానాలను వెల్లడించాలి**
**– జర్నలిస్టులను గందరగోళం పరిచే చర్యలు విడనాడాలి..**
**– పారదర్శకంగా స్థలాల కేటాయింపు జరగాలి..**
**– జర్నలిస్టులకు మద్దతుగా నిలుస్తున్న సిపిఐ(ఎం)**
**– విలేకరుల సమావేశంలో పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**ఖమ్మం, ఫిబ్రవరి 17 (మనం బ్యూరో) :**
ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు హామీ మేరకు ఖమ్మం జిల్లా జర్నలిస్టులందరికీ ఏకకాలంలో ఇళ్లస్థలాలు, పట్టాలు ఇవ్వాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బ్యూరోలు, స్టాఫర్లు, రిపోర్టర్లు, డెస్క్, వీడియో, చిన్నపత్రికలు, స్వతంత్ర జర్నలిస్టులనే తేడా లేకుండా...గ్రామీణ, మున్సిపల్ నగర ప్రాంత వారనే వ్యత్యాసం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఏకకాలంలో ఇళ్ల స్థలాలు, పట్టాలతో పాటు ఇంటి నిర్మాణానికి తలా రూ.5 లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియ పారదర్శకంగా కొనసాగాలన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నున్నా మాట్లాడారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ఇతరత్ర సమస్యలపై తమ పార్టీ నిరంతరం పోరాడుతోందన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సైతం ముఖ్యమంత్రిని కలిసి జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పలుమార్లు కోరినట్లు తెలిపారు. నగర జర్నలిస్టుల కోసం ఐదు ఎకరాల ఎన్నెస్పీ స్థలం కేటాయిస్తూ గురువారం జీవో వెలువడిందని, నగరంలో 300కు పైగా ఉన్న వర్కింగ్ జర్నలిస్టులకు ఈ స్థలం మూలకు సరిపోతుందని ప్రశ్నించారు. ప్రభుత్వం చెప్పిన ప్రకారం ఒక్కొక్కరికీ 200 గజాలు ఇవ్వాలని కోరారు. వీటన్నింటి కంటే ముందు ఇళ్ల స్థలాల పంపిణీకి సంబంధించిన విధివిధానాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఇళ్లస్థలాల పట్టాల విషయంలో కొనసాగుతున్న ప్రక్రియ పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. జర్నలిస్టులు గందరగోళం, అపోహలకు లోనవుతున్నారని తెలిపారు. నగరంలోని కొందరు జర్నలిస్టుల వివరాలను రెవెన్యూ అధికారులు సేకరించటం, మరికొందర్ని విస్మరించటంతో మిగిలిన వారి పరిస్థితి ఏమిటో అర్థంకావట్లేదన్నారు. జర్నలిస్టుల కోటాలో స్థలం ఇస్తున్నట్లు జీవో వెలువడగా బీపీఎల్ (దారిద్ర్య రేఖకు దిగువన) తరహా విచారణ నిర్వహించి, వివరాలు, ఆధారాలు సేకరించడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. వర్కింగ్ జర్నలిస్టులందరికీ న్యాయం చేయాలని కోరారు. ఎన్ని గజాల స్థలం, ఏ ప్రాతిపదికన కేటాయిస్తారో అర్థంకాని పరిస్థితి ఉందన్నారు. జర్నలిస్టుల ఆదాయ, స్థిరచర ఆస్తుల వివరాలు సేకరించడం మరిన్ని అనుమానాలకు తావిస్తోందన్నారు. కాబట్టి ఈ ఇళ్ల పట్టాలకు సంబంధించి స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ప్రభుత్వ అధికారయంత్రాంగంపై ఉందన్నారు. అలాగే ఇండిపెండెంట్ జర్నలిస్టులు, చిన్న పత్రికల జర్నలిస్టులు, డెస్క్ ₹జర్నలిస్టులు, ఇతర వర్కింగ్ జర్నలిసులందరితో పాటు మండలాలు, నియోజకవర్గ కేంద్రాల్లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఏకకాలంలో ఇళ్లస్థలాలు, పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడు, నాలగు విడతలు అంటే న్యాయపరమైన అవరోధాలు ఏర్పడే అవకాశం లేకపోలేదని అనుమానం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వాలు 20 ఏళ్లుగా హామీ ఇస్తూనే ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు ఇటీవల ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో ప్రకటనతో జర్నలిస్టులు సంతోషపడ్డారని తెలిపారు. కానీ ఈ ప్రక్రియ కొనసాగుతున్న తీరును చూసి ఆందోళన గురవుతున్నారని చెప్పారు. వీటన్నింటికీ పరిష్కారం చూపించి వర్కింగ్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియను టీవీ సజావుగా ముగించాలని సిపిఐ (ఎం) డిమాండ్ గా పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, వై. విక్రమ్ పాల్గొన్నారు.




## నేడు ఎంపీ నామ పర్యటన



**ఖమ్మం, ఫిబ్రవరి 17 (మనం న్యూస్) :**
బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు నేడు ఖమ్మం జిల్లాలో రెండు రోజుల పాటు విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ సందర్భంగా కూసుమంచి మండలం శివాలయం, ఖమ్మం రూరల్ మండలం తీర్దాల శ్రీ సంఘమేశ్వర స్వామి ఆలయం, వైరా మండలం స్నానాల లక్ష్మీపురం శివాలయాన్ని సందర్శించి, భక్తులతో కలసి పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆదివారం ఆయన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు.కల్లూరు తో పాటు మండలంలోని కప్పలబంధం, చంద్రుపట్ల , కొత్తగూడెం, జూలూరుపాడు మండలం గుండేపూడి తదితర గ్రామాల్లో పర్యటిస్తారని ఎంపీ క్యాంప్ కార్యాలయం తెలిపింది. పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని క్యాంప్ కార్యాలయం కోరింది.

## ఎంపీ రవిచంద్ర అభిమానుల ఆధ్వర్యంలో.. ఘనంగా సిఎం కేసిఆర్ జన్మదిన వేడుకలు



**ఖమ్మం, ఫిబ్రవరి 17 (మనం న్యూస్) :**
రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అభిమానుల ఆధ్వర్యంలో ఖమ్మంలో పలు చోట్ల సీఎం కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు పలు సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బైపాస్ రోడ్డులోని మానసిక వికాస కేంద్రం లో అన్నదాన కార్యక్రమం మరియు పండ్లు పంపిణి చేసారు. బుర్హాన్ పురంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో అంగన్ వాడీ స్కూల్ చిన్నారులతో కేక్ కట్ చేసి పిల్లలకు పంచారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా సీఎం కేసిఆర్ నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని.. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయిస్తున్న ఎంపీ రవిచంద్ర మరింత శక్తి సామర్థ్యాలు ఇవ్వాలని చిన్నారులు, మానసిక వికలాంగులు ఆశీర్వదించారు.

## ప్రణాళిక బద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు

**– ఇంపాక్ట్ ఫౌండేషన్ మోటివేషన్ స్పీకరు పంజాల ఐలయ్య**




**ఖమ్మం, ఫిబ్రవరి 17 (మనం న్యూస్) :**
విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివితే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు పొందవచ్చునని ఇంపాక్ట్ ఫౌండేషన్ మోటివేషన్ స్పీకరు పంజాల ఐలయ్య అన్నారు. శుక్రవారం నాడు రూరల్ మండలం కస్తూరిబా గాంధీ విద్యాలయం లో పదవ తరగతి విద్యార్థినీలకు ఆయన మోటివేషన్ తరగతులు నిర్వహించారు. సమయం విలువ ను గుర్తించి శ్రద్ధగా చదువు కోవాలని సూచించారు. స్టడీ స్కిల్స్,మెమరీ టెక్నిక్స్ ,గోల్ సెట్టింగ్స్ ,టైం మేనేజ్మెంట్ మొదలైన అంశాల పై ఆయన బోధించారు. కె.జి.బి.వి ప్రత్యేక అధికారిణి ఎస్. కె.ఆసియా బేగం మాట్లాడుతూ పదవ తరగతి లో మంచి మార్కులు సాధించుటకు పలు సూచనలు చేసిన మోటివేషన్ స్పీకరు ఐలయ్య ను అభినందించారు. ఇటువంటి మోటివేషన్ తరగతులు పరీక్ష సమయంలో ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమం లో కె.జి.బి.వి ప్రత్యేక అధికారిణి ఎస్. కె.ఆసియా బేగం,ఉపాధ్యాయిని లు ఎమ్.సువర్ణ, జి.మాలతి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ జననం తెలంగాణకు వరం

**– ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన ఉద్యమ యోధుడు కేసీఆర్**

**– మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో జన్మదిన వేడుకలలో మేయర్ నీరజ**

**ఖమ్మం, ఫిబ్రవరి 17 (మనం బ్యూరో):**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ యోధుడు, అభివృద్ధి, సంక్షేమం లో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన పరిపాలనాదక్షకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని మేయర్ నీరజ,డిసిసిబి,డీసీఎంఎస్ చైర్మన్లు నాగభూషణం, శేషగిరిరావు,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేతా,పార్టీ నగర అధ్యక్షులు నాగరాజు,మంత్రి పిఏ రవికిరణ్,మండల పార్టీ అధ్యక్షులు వీరు నాయక్, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు తాజుద్దీన్ పేర్కొన్నారు. శుక్రవారం నాడు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ జననం తెలంగాణ కు వరమని కొనియాడారు.ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల కలలను ఉద్యమ నేతగా తన ప్రాణాలని పణంగా పెట్టి సాకారం చేసిన యోధుడు కేసీఆర్ అని తెలిపారు.రాష్ట్ర ఏర్పాటు తర్వాత అన్ని వర్గాలకు పెద్దపీట వేశారని ముఖ్యంగా అభివృద్ధి, సంక్షేమం లో దేశానికే ఆదర్శంగా తన పరిపాలన తో తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపారని వారు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలతో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆదర్శంగా తీసుకుని అమలు చేస్తున్నారని..కేసీఆర్ పరిపాలన దక్షతకు ఇది నిదర్శనమని స్పష్టం చేశారు.. ప్రస్తుతం దేశానికి కేసీఆర్ నాయకత్వం కావాలని రాష్ట్రాల పై కేంద్రంలో



అధికారం లో ఉన్న బీజేపీ సర్కారు చూపుతున్న వివక్ష ను వారి వైఫల్యాలను కేసీఆర్ ప్రశ్నిస్తున్నారని తెలిపారు బీజేపీ పై కేసీఆర్ చేస్తున్న పోరాటానికి పలు రాష్ట్రాల నాయకులు ,పలువురు ముఖ్యమంత్రులు మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు.అనంతరం కేక్ కట్ చేసి,బాణసంచా కాల్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ టౌన్ యూత్ అధ్యక్షులు దేవభక్తిని కిషోర్,మహిళ విభాగం నగర అధ్యక్షులు శోభ రాణి,ఎస్సీ సెల్ అధ్యక్షులు భాస్కర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు సురేష్,బీసీ సెల్ అధ్యక్షులు సుగుణరావు,మైనారిటీ సెల్ అధ్యక్షులు శంషుద్దీన్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత ఆకాంక్షలన్నింటినీ నెరవేరుస్తున్న సీఎం కేసీఆర్ నూరేళ్లూ వర్ధిల్లాలి

**– ఎమ్మెల్సీ తాతా మధు**

**– ప్రభుత్వ ఆసుపత్రిలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించిన చింతనిప్పు కృష్ణచైతన్య**

**– 300 మంది బాలింతలకు, రోగులకు అన్నదానం**

**– జిల్లా వ్యాప్తంగా 16 కేంద్రాల్లో సేవా కార్యక్రమాలు**



**ఖమ్మం, ఫిబ్రవరి 17 (మనం బ్యూరో) :**

యువత ఆకాంక్షలన్నింటిని నెరవేర్చిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని , సీఎం కేసీఆర్ నూరేళ్లూ వర్ధిల్లాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చింత నిప్పు కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని మాతా శిశు కేంద్రంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ తాతా మధు ప్రారంభించి అనంతరం ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల స్వరాష్ట్ర సాధన కల సాకారం చేసిన కెసిఆర్ జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకుంటున్నదని తాతా మధు తెలిపారు. యువతకు ఐటి రంగంలో విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు, నిరుద్యోగులకు ఉద్యోగాల ప్రకటన ద్వారా ఉపాధి మార్గాలను చూపి ఆర్థికంగా స్థిరపడేలా యువతకు ముఖ్యమంత్రి కేసీఆర్ వెన్నుదన్నుగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో బిఆర్ఎస్ యువజన విభాగం అహర్నిశలు కృషి చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తుంద న్నారు.బిఆర్ఎస్ జిల్లా యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో యువజన విభాగం ప్రత్యేకంగా, బాధ్యతాయుతంగా పనిచేస్తున్నదని వివరించారు. తమ యువజన సంఘం జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలియజేశారు. సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను తమ సంఘం ప్రజలకు సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలోని మాతా శిశు కేంద్రంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు తో కలిసి చింతనిప్పు కృష్ణ చైతన్య సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఖమర్ , కార్పొరేటర్ కమర్తపు మురళి , ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రాజేశ్వరరావు, బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు మాటేటి కిరణ్, చిక్కుళ్ళ వెంకటేష్, కొమ్ము విజేత పాల్గొన్నారు.బిఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 16 కేంద్రాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

# ఘనంగా విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం

**ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 17 (మనం న్యూస్) :**

నగరంలోని 16వ డివిజన్, రోడ్ నంబర్ 14లో బ్రహ్మం గారి గుడి ఆవరణలో నేడు విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం భక్తుల సమక్షం లో అంగరంగ వైభవంగా జరిగింది.ఆంజనేయ విగ్రహ దాతలు –చిట్టోజు లవన్ కుమార్–లక్ష్మి, స్వర్ణలత. నవగ్రహాలు దాతలు –అనుమోలు రామాచారి –విజయలక్ష్మి (లేట్)నరసింహారావు –శ్రీదేవి. మురళి కృష్ణ –ఉమాశ్రీ, జంట నాగులు విగ్రహ దాతలు –చిట్టోజు వెంకటేశ్వర్లు –ఈశ్వరి, రమేష్ –ఉమారాణి, కృష్ణ –సుకన్య, లావణ్య–రాజేష్ కుటుంబ సభ్యులు.17వతేదీ గుడిలో దేవుళ్ళకు అభిషేకం,మంగళ స్నానాలు,18వ తేదీ దేవుడి కళ్యాణం సందర్భంగా భోజనాలు ఏర్పాటు చేయటం జరిగింది.ఈ కార్యక్రమాలు సతీష్ దేవస్థానం పూజారి గారి ఆధ్వర్యంలో పూజారుల చె కార్యక్రమాలు నిర్వహించ బడుచున్నాయి.



## మార్కెట్ కమిటి సాధారణ సర్వసభ్య సమావేశం

**– పలు అంశాలపై చర్చించిన కమిటీ**



**ఖమ్మం, ఫిబ్రవరి 17 (మనం న్యూస్) :**

నగరంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దోరేపల్లి శ్వేత అధ్యక్షతన శుక్రవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాల గురించి చర్చించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఖమ్మం పాలకవర్గ నియామకం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుట గురించి, డిసెంబర్ – 2022, జనవరి – 2023 మాసాల ఆదాయ వ్యయాల గురించి, 2023–24 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనాలు తయారు చేయుట గురించి, 2022–23 మార్కెట్ ఫీజు టార్గెట్ పూర్తి అగుటకు తగు చర్యలు తీసుకొనుట గురించి, మోడల్ మార్కెట్ నిర్మించుటకు మంజూరైన నూతన నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టుటకు తగు చర్యలు గురించి, యార్డులందు మార్కెట్ వినియోగదారులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించుట గురించి, కార్మికులకు యూనిఫారంలు, ఐడీ కార్డులు సరఫరా చేయుట గురించి, మార్కెట్ యార్డులో బస్తీ దవాఖానా ఏర్పాటు చేయుట గురించి చర్చించారు. అనంతరం సీఎం కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేసి కార్మికులకు యూనిఫారం పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్. మల్లేశం, వైస్ చైర్మన్ షేక్ అఫ్జల్, జిల్లా మార్కెటింగ్ అధికారి కోలాహలం నాగరాజు, పాలకవర్గ సభ్యులు గుండ్ల ముత్తయ్య, జాటోత్ సుందర్ సూర్య, మందా రామకృష్ణ, పొట్లపల్లి నాగరాజు, యాసా రామారావు, సున్నా శ్రీనివాసరావు, మందడపు మాధవరావు, కుతుంబాక నరేష్, తాతా వెంకటేశ్వర్లు, వంకాయలపాటి వెంకటలచ్చయ్య, పత్తిపాక రమేష్, దేవత అనిల్, గ్రేడ్ – 2 కార్యదర్శి బి. బజారు, సహాయ కార్యదర్శులు డి. నిర్మల, యన్. రాజేంద్ర ప్రసాద్, జి. శ్రీనివాస్ యుడిసి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎట్టకేలకు హైకోర్టు మెట్లు ఎక్కిన ఇల్లందు అసమ్మతి వర్గ మున్సిపల్ కౌన్సిలర్లు

**– హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన అసమతి వర్గ కౌన్సిలర్**

**– హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలుతో కాక రేపుతున్న ఇల్లందు మున్సిపల్ రాజకీయం**

**– టిఆర్ఎస్ పార్టీకి తలనొప్పిగా మారిన ఇల్లందు మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ల వ్యవహారం**

**ఇల్లందు, ఫిబ్రవరి 17 (మనం న్యూస్) :**



PRINT

CASE DETAILS

PRIMARY DETAILS

| | | | |
|---|---|---|---|
| Petitioner | Kondapalli Saritha | Respondent | The State of Telangana |
| Petitioner Advocate | N VISHAL | Respondent Advocate | GP FOR MCPL ADMN URBAN DEV |
| Case Category | NON SERVICE | District | BHADRADRI KOTHAGUDEM |
| Case Status | PENDING | | |
| Purpose | ADMISSION (MUNICIPAL ADMN.) | | |
| Hon'ble Judges | The Honourable Sri Justice C V BHASKAR REDDY | | |

Category

| | | | |
|---|---|---|---|
| Category | WP | Sub Category | MUNICIPALITY AND URBAN DEVP |
| Sub Sub Category | - | | |

IA DETAILS

USR Details

CONNECTED MATTERS

VAKALATH

LOWER COURT DETAILS

PRAYER

ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు పై అవిశ్వాస తీర్మానాన్ని కలెక్టర్ కు సమర్పించి నా ఎటువంటి ఫలితం లే క పో వ డం తో టిఆర్ఎస్ పార్టీ జిల్లా యంత్రాంగం అధిష్టానం ఎటువంటి చర్యలు చే పట్ట క పో వ డం తో హైకోర్టు లో రెడ్ పిటిషన్ దాఖలు చేసినట్లుగా శుక్రవారం అసమతి వర్గ కౌన్సిలర్లు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు వారు తెలిపిన వివరాల ప్రకారం ముదిరిన.ఇల్లందు మున్సిపల్ చైర్మన్ వివాదం.హైకోర్ట్ లో రిట్ పిటిషన్ దాఖలు చేసిన అసమ్మతి వర్గం కౌన్సిలర్లు..రిట్ పిటిషన్ దాఖలు చేసిన కౌన్సిలర్ కొండపల్లి సరిత18 మంది కౌన్సిలర్స్ అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చిన జిల్లా కలెక్టర్ స్పందించడం లేదని పిర్యాదు.మున్సిపల్ యాక్ట్ ప్రకారం అవిశ్వాస తీర్మానం పై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని విన్నపం మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర రావు ను పదవి నుంచి తప్పుకోవాలని అవిశ్వాస తీర్మానం నోటీసు.అసమ్మతి వర్గం కౌన్సిలర్స్ తో ఫలించని చర్చలు.హైకోర్ట్ లో రిట్ పిటిషన్ దాఖలు తో కాక రేపుతున్న మున్సిపల్ రాజకీయం.బి.ఆర్.ఎస్ అదిస్టానంకు తల నొప్పిగా మారిన...ఇల్లందు మున్సిపల్ చైర్మన్ వ్యవహారం.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు..

## మొక్కలు నాటి రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసిన నాయకులు.



**కరకగూడెం ఫిబ్రవరి 17 (మనం న్యూస్):** తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న, ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల నాయకత్వం ఆధ్వర్యంలో మహానేత కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేసీఆర్ ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని కొర్నివెల్లి లక్ష్మీదేవి అమ్మవారికి మండల నాయకులు,ప్రజాప్రతినిధులతో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం కరకగూడెం మండల బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో అఖండ భారతావనికి మార్గదర్శకుడు, బీఆర్ఎస్ పార్టీ అధినేత,తెలంగాణ జాతి పిత,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టిన రోజు సందర్భంగా మండల ఆధ్యక్షులు రావుల సోమయ్య ఆధ్వర్యంలో కేక్ కట్,చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం భట్టుపల్లి కస్తూరి బా పాఠశాల ప్రాంగణంలో ఎంపీపీ రేగా కాళిక నాయకులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు,గర్భిణీ స్త్రీలకు పండ్లు,బెడ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ రేగా కాళిక, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు సోమయ్య మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది అంటే అది కెసిఆర్ వల్లనే అని తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా ఎక్కడ జరగదు సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని వారన్నారు. దేశం గర్వించదగ్గ నేతల్లో కేసీఆర్ ఒకరని ఆయన దీక్ష పట్టుదల ఎవరికి సాధ్యం కాదని సంక్షేమ పథకాల రథసారథి అని అన్నారు. దేశవ్యాప్తంగా బి ఆర్ ఎస్ పార్టీ ఎదుగుతుందని దేశ ప్రజలు కేసీఆర్ ప్రజలు ప్రధానమంత్రిగా చేస్తారని రానున్న రోజుల్లో టిఆర్ఎస్ పార్టీని ఢీకొనే పార్టీ లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో భూర్గంపాడు మార్కెటింగ్ కమిటీ వైస్ ఛైర్మన్ కొమరం రాంబాబు,మండల నాయకులు కొంపెల్లి పెద్ద రామలింగం,పోగు వెంకటేశ్వర్లు,షేక్ సోందుపాష,రేగా సత్యనారాయణ,రావుల కనకయ్య,బైరిశెట్టి చిరంజీవి,యూత్ ప్రెసిడెంట్ గుడ్ల రంజిత్,కొలగాని పాపారావు,పటాన్ యాకుబ్ ఖాన్, కంటేం నాగేష్ ,సోషల్ మీడియా అధ్యక్షులు చిట్టిమల్ల ప్రవీణ్,సర్పంచులు పాయం నర్సింహారావు, పోలెబోయిన నర్సింహారావు,కొమరం విశ్వనాథం,పోలెబోయిన పాపక్క, బత్తిని నర్సింహారావు,జవ్వాజి సమ్మయ్య-రాధ,అరెం సాంబ-బిక్షపతి,ఉప సర్పంచులు రావుల రవి,బోడ ప్రశాంత్, కటుకోజ్వల దిలీప్,కొమరం శంకర్,సిద్ది సునిల్,ఊకె నరేష్,సిద్ది వినోద్, మాంచల సాంబ,సాధనపల్లి లక్ష్మీనారాయణ,గిద్దె సాయి కిరణ్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటారు –ఇప్పుడేమో నరుకుతున్నారు...

**మధిర ,ఫిబ్రవరి 17 (మనం న్యూస్) :**

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా అనేక కార్యక్రమాలు నిర్వహించి వారి పుట్టినరోజు పురస్కరించుకొని అనేక మొక్కలు నాటుతూ శుక్రవారం అనే సంబరాలు చేసుకుంటున్న సమయంలో చెట్ల వల్ల విద్యుత్ అంతరాయం కలుగుతుంది అనే విషయంలో చెట్లను విద్యుత్ సిబ్బంది తొలగించారు. ఈ విషయం ఒక్కరోజు మాత్రమే కాదు పల్లె పట్టణ ప్రగతిలో నాటిన మొక్కలను విద్యుత్ తీగల కు అడ్డొస్తుందంటూ విద్యుత్ సిబ్బంది తొలగిస్తూనే ఉన్నారు.మధిర మండలంలోని పలు విద్యుత్ తీగల కింద తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా వచ్చిన మొక్కలు నాటారు .వాటిని సంరక్షించి ఎంతో ఖర్చు పెట్టి పెంచి పెద్ద చేసినా అనంతరం ప్రస్తుతానికి విద్యుత్ తీగలకు అడ్డు వచ్చి విద్యుత్ సరఫరా అంతరానికి కారణం అవుతున్నాయని విద్యుత్ సిబ్బంది వాటిని తొలగిస్తున్నారు. విద్యుత్ అధికారులకు తెలుసు కదా విద్యుత్ కి అంతరాయాన్ని కలిగిస్తాయి . మరి మొక్కలుగా నాటేటప్పుడు విద్యుత్ అధికారులు ఎప్పుడు ఎందుకు నాటొద్దని చెప్పలేదు ఇప్పుడెందుకు నరుకుతున్నారు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మొక్కలు నాటినప్పుడు సంబంధిత గ్రామపంచాయతీలకు ఖర్చు ఎంత?? విద్యుత్ అంతరాయం కలుగుతుందని విద్యుత్ సిబ్బంది నరికేందుకు ఖర్చు ఎంత??. తెలిసి కూడా తప్పు చేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధుల వలన ప్రజల సొమ్ము వృధా పాలు అవుతుందని పలువురు వాపోతున్నారు. ఇదే తరహాలో మధిర నుండి రాయపట్నంలో గల హెరిటేజ్ పాల ఫ్యాక్టరీ కు సరఫరాలో విద్యుత్ అంతరాయం కలుగుతుంది అనే నెపంతో ఎప్పటినుండో సుమారు రెండు కిలోమీటర్ల పొడవున విద్యుత్ తీగల కింద పెంచిన చెట్లను శుక్రవారం విద్యుత్ సిబ్బంది నరికి వేశారు.



## వాహనంలో తరలిస్తున్న మూడు క్వింటాల గంజాయి పట్టివేత

### డిఎస్పి రమణమూర్తి



**ఆళ్లపల్లి ఫిబ్రవరి 17 (మనం న్యూస్):** ఆళ్లపల్లి పోలీసులు శుక్రవారం మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామ సమీపంలోనీ అడవి మార్గంలో వస్తున్న వాహనంలో మూడు క్వింటాల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇల్లందు డిఎస్పి రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం భద్రాచలం నుండి హైదరాబాద్ కు టీఎస్ టిఎస్ 22 డిఆర్ 5953 మహేంద్ర మహారాజ్ వాహనంలో గంజాయినీ తరలిస్తున్నట్టు సమాచారం రావడంతో పాల్వంచ పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు, అది గమనించిన గంజాయి స్మగ్లర్లు చింతకుంట నుండి ఆళ్లపల్లి వెళ్తున్నట్టు సమాచారం రావడంతో పాల్వంచ పోలీసులు ఆళ్లపల్లి పోలీసులకు సమాచారం అందించదాంతో, ఆళ్లపల్లి ఎస్ఐ రతీష్ తన సిబ్బందితో ఆ మార్గంలో తనిఖీ నిర్వహించగా గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న ఇద్దరు నిందితులు పోలీసులను చూసి వాహనం వదిలి పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు వెంబడించి నేనావత్ భరత్ను పట్టుకోగా మరో స్మగ్లర్ సుమన్ తప్పించుకున్నాడు. తప్పించుకున్న సుమన్ వివరాలను అన్ని పోలీస్ స్టేషన్లకు తెలియపరిచమన్నరు, స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు 60 లక్షల ఉంటుందని అన్నారు, నేనావత్ భారత్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు, ఈ కార్యక్రమంలో టేకులపల్లి సిఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్ ఐ రతీష్, అరుణ్ కుమార్, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, శివకృష్ణ, ఉపేందర్, శ్రీను, కన్నయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**ములకలపల్లి, ఫిబ్రవరి 17(మనం న్యూస్) :** మండల కేంద్రంలో బిఆరెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.స్థానిక ప్రజాప్రతినిధులు మరియు నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.రాబోయే కాలంలో కేసీఆర్ నాయకత్వంలో బిఆరెస్ పార్టీ దేశ వ్యాప్తంగా విజయవంతం కావాలని,కేసీఆర్ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపోకోవాలని ఈ సంధర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మొరంపూడి అప్పారావు, ఎంపీపీ మట్ల నాగమణి ఎంపీటీసీ మెహ్రమని,శనగపాటి అంజి, సర్పంచులు కారం సుధీర్ , సున్నం సుధాకర్ , వాడే నాగరాజు , బైటి రాజేష్ , గొల్ల పెంటయ్య , గడ్డం భవాని , సున్నం సుశీల ,పువ్వాల మంగపతి , పర్వతనేని అమర్నాథ్ , బండి కొమరయ్య , శనగపాటి సీతారాములు , వడ్డే హనుమంతరావు , పుష్పాల చందర్రావు మరియు ఆఖిల పార్టీ అభిమానులు , నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 17 (మనం న్యూస్):**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యత 2023 వారోత్సవాల్లో భాగంగా వికెడివిఎస్ డిగ్రీ కళాశాల యందు విద్యార్థులకు సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ వి అంజిబాబు, డి చంటిలు శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా బ్యాంకు సేవలు వినియోగించుకోవాలని, ప్రతి ఒక్కరు కూడా పిఎంఎస్ఎస్బివై, పీఎంజెజెవై, ఇన్సూరెన్స్ లు చేయించుకోవాలని, డిజిటల్ బ్యాంకింగ్, రూపే కార్డులు ఉపయోగలు తెలుసుకోవాలని, ఆర్థిక సైబర్ నేరగాల్ పట్ల జాగ్రత్త వహించాలని, ఇతరులకి ఓటీపీలు ఆధార్ కార్డు నెంబర్ చెప్పరాదని విద్యార్థులు ఈ విషయాలపై అవగాహన పెంచుకొని పలువురి పెద్దలకు తెలియజేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. సేవింగ్ చేయడం ప్రతి ఒక్కరు కూడా అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వి కే డి వి ఎస్ కళాశాల ప్రిన్సిపల్ శేషుబాబు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సురక్ష హెల్ప్ లైన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గైడ్స్ అందజేత



**కొణిజర్ల ఫిబ్రవరి 17 (మనం న్యూస్ )**

కొణిజర్ల మండలం చిన్నమునగాల ప్రాథమిక పాఠశాలలో నాల్గవ తగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం సురక్ష హెల్ప్ లైన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల ప్రవేశ పరిక్ష వ్రాయడానికి గైడ్స్ ను ట్రస్ట్ డైరెక్టర్ పాపగంటి నాగేశ్వరరావు అందించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతివక్కరు ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు ఉన్నారు.

# అగస్త్రేశ్వరుడి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలి...

### – ఎమ్మెల్యే రెడ్యానాయక్

**మరిపెడ, ఫిబ్రవరి 17 (మనం న్యూస్):**
దేవాలయాలు సంక్కృతికి ప్రతీకలని, దైవ చింతనతో మానసిక ప్రశాంతతో పాటు కార్యసిద్ధి లభిస్తుందని, అగస్త్రేశ్వరుడి చల్లని చూపులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆకాంక్షించారు. శుక్రవారం ఆయన మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలోని అగస్త్రేశ్వరస్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మడిపెద్ది రమేష్ ఆయన సతీమణి కనకమహాలక్ష్మి జ్ఞాపకార్థంగా రూ.60వేల విలువ చేసే టేకు పల్లకి దేవాలయానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆలయానికి అందించారు. అనంతరం శివరాత్రిని పురస్కరించుకుని అగస్త్రేశ్వరుడి ఆలయ ఏర్పాట్ల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధి కోసం, భక్తులకు రవాణ సౌకర్యం కోసం రూ.10లక్షల సీసీని మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం నేటి నుంచి జరిగే జాతర ఏర్పాట్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని సర్పంచ్కు ఆదేశించారు. అదే విధంగా ఆలయ స్నానఘట్టాల వద్ద మహిళలకు ఏర్పాట్లు, తాగునీరు ఏర్పాట్లు చేయాలని గ్రామ ప్రథమ పౌరుడికి, పూజారికి సూచించారు. అనంతరం తల్లాడా వెంకట్రామారావు సతీమణి తల్లాడ నిర్మలకు ఇటీవల గుండె శస్త్ర చికిత్స జరిగిందన్న విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.



అదే విధంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు నారం రెడ్డి వెంకట్ రెడ్డి ఇంటికి వెళ్లి తేనీటి విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవాల మాజీ చైర్మెన్ తల్లాడ వెంకటరామారావు, బీఆర్ఎస్ నాయకుడు మచ్చ వెంకట నర్సయ్య, గ్రామ సర్పంచ్ జినక మణి ఇద్దయ్య, ఉప సర్పంచ్, బోడ రమేష్, మాజీ సర్పంచ్ జిన్న భిక్షం, మాజీ ఉపసర్పంచ్లు తల్లాడ లక్ష్మీకాంత్, జిన్న లచ్చయ్య, గ్రామ పెద్దలు నారంరెడ్డి రంగారెడ్డి, ఒంటి కొమ్ము అప్పారెడ్డి, పూజారి ప్రసాద్ శర్మ, బీఆర్ఎస్ నాయకులు కురియాముల వీరాస్వామి, అప్పయ్య, జినక మహేష్, గ్రామ పెద్దలు ఒంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, కళింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పదవతరగతి విద్యార్థుల భవిష్యత్తుకు పునాది లాంటిది

### – జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు



**మహబూబాబాద్, ఫిబ్రవరి 17 (మనం న్యూస్):**
పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు పునాదిలాంటిదని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. శుక్రవారంనాడు మండల పరిధిలోని 9 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు కస్తూరిబా, ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలపై అవగాహన క్లాసులను స్థానిక ఏవిఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు ముఖ్య అథిదిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థికి విజయం వరించిందంటే పరంపరంగా ముందుకు తీసుకెళుతుందని, పదవ తరగతి భవిష్యత్తుకు పునాది లాంటిదని, శిబిరం మనకు అద్దం లాగా చూపిస్తుందని, వాటిని అధిగమిస్తూ ఈ శిబిరం ద్వారా సక్సెస్ అవటమే ప్రధాన ఉద్దేశమని అన్నారు. అనుకున్న విధంగా బలమైన కోరికలను నెరవేర్చుకునే దిశగా లక్ష్యాన్ని చేరుకొనుటకు విశిష్ట కృషి చేయాలని, పది సంవత్సరాల కష్టం భావి కాల జీవితాన్ని నిర్దేశిస్తుందని, ఓరియంటేషన్ ఎగ్జామ్ పద్ధతిలో సాధన చేయాలని ప్రణాళిక బద్ధంగా ఉపాధ్యాయుల సూచన మేరకు ఎలా చదవాలనేది గ్రహించాలని వత్తిళ్లకు గురికాకూడదని, తల్లిదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఒకరికి ఉపాధి కల్పించే విధంగా భవిష్యత్తులో స్థిరపడాలన్నారు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పూల్ చంద్, ఓరియంటేషన్ కోర్స్ డైరెక్టర్ వెంకట్రావు, రిసోర్స్ పర్సన్ ఏ.సురేష్, సునిత, వి.సురేష్, యాదగిరి, ఎం.సురేష్, శాంతికిరణ్, రాంచంద్రు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమంలో ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**తొర్రూరు, ఫిబ్రవరి 17 (మనం న్యూస్) :**
గోపాలగిరి గ్రామంలో ఈ రోజు సర్పంచ్ ధర్మారపు శ్రీనివాసరావు అధ్యక్షతనలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చెంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు కంటివెలుగు ప్రోగ్రామ్ ప్రారంభంలో నిర్వహించ నైనది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పీటీసీ మంగలపెల్లి శ్రీనివాస్, ఎంపీపీ చిన్న అంజయ్య హాజరై ప్రసంగించారు ,దేశంలో ఉత్తమమైన పరిపాలన చేస్తూ దేశంలో అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని ముందు వరుసలో నిల పెట్టిన ఘనత కెసిఆర్ ది, నిండా నూరేళ్ళు చల్లగా ఉండాలి కోరారు.ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, ఎంపీటీసీ కిరణ్ గారు, గ్రామ కార్యదర్శి, బారాస పార్టీ అధ్యక్షుడు యాకూబ్,నాయకులు ఎనమాల రాకేష్ ధర్మారపుఅనిల్ ,అంజయ్య



,డాక్టర్లు, పాటశాల హెచ్ఎం ఉపాధ్యాయ ఏఎన్ఎం మల్లేశ్వరి ప్రేమలత, సుజాత కార్యకర్తల,ఆశ వర్కర్లు లభిదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు..

# ఘనంగా ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**తొర్రూరు, ఫిబ్రవరి 17 (మనం న్యూస్) :**
తొర్రూరు మండల కేంద్రంలోని మంత్రి క్యాంప కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు సీతారాములు ఆధ్వర్యంలో సంబరాలు జరిపి కేక్ కట్ చేసి ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చంద్రశేఖర రావు తెలంగాణ అభివృద్ధిపరిచినట్లు భారతదేశంలో అభివృద్ధి చేయాలని వారు నూరేళ్లు బతకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్ ఎంపీపీ అంజయ్య , జడ్పిటిసి శ్రీనివాస్ , మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య , రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి కమిషన్ సభ్యుడు వెంకట నారాయణ గౌడ్ నాయకులు రామసహాయం కిషోర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ హరిప్రసాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి తొర్రూర్ మండల మరియు పట్టణ ప్రధాన కార్యదర్శిలు నలమాస ప్రమోద్ కుర్ర శ్రీనివాస్ ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ పాలకుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్



పంజా కల్పన ఎన్నమనేని శ్రీనివాస్ , జలీల్ ,శంకర్ ,కౌన్సిలర్లు ,సర్పంచులు ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు ,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మనం మహబూబాబాద్

### నూతనంగా ఇంటి నిర్మాణం చేస్తున్న యజమానులు నిబంధనలు పాటించాలి

### – మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్

**తొర్రూరు, ఫిబ్రవరి 17 (మనం న్యూస్) :**



నూతనంగా ఇండ్ల నిర్మాణం చేస్తున్న యజమానులు నిబంధనలు పాటించాలని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ అన్నారు శుక్రవారం కృష్ణ మందిరం ఒకటో వార్డ్ యందు రోడ్డును ఆక్రమించి నిర్మాణం చేస్తున్న ఫిర్యాదు మేరకు వార్డ్ ఆఫీసర్లు బిల్ కలెక్టర్లు వెళ్లి మెజర్మెంట్స్ తీసుకోవడం జరిగింది అన్నారు. మీకు ఏమైనా ఇబ్బంద్ది ఉంటే మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించగలరని అన్నారు. ఆన్లైన్లో పర్మిషన్ తీసుకున్న తర్వాతనే నిర్మాణం చేపట్టాలని. ఫ్రంట్ సైడ్ 1.5 మీటర్స్ సెట్ బ్యాక్. చుట్టూ కూడా వన్ మీటర్ వదిలిపెట్టి నిర్మాణం చేసుకోవాలన్నారు.సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను ప్రతి ఒక్కరూ నిషేధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ భూసాని రాము ఏరియా వార్డ్ ఆఫీసర్ కనకరాజు బిల్ కలెక్టర్లు వెంకట్రావు నరసయ్య. శంకర్. వెంకన్న. ఉపేందర్ పాల్గొన్నారు.

### గొప్ప ఉద్యమ నాయకుడు శివరాం ప్రసాద్

### – టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి




**గార్ల, ఫిబ్రవరి 17 (మనం ప్రతినిధి):** ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతర ఉద్యామలు చేసి సమస్యల పరిష్కారాన్ని సాధించిన గొప్ప యుటిఎఫ్ ఉద్యమ నాయకుడు అమరబోయిన శివరాం ప్రసాద్ అని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి అన్నారు.శుక్రవారంనాడు స్థానిక వర్తక సంఘ భవనంలో టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన అమరబోయిన శివరాం ప్రసాద్ సంతాప సభలో మల్లారెడ్డి ముఖ్య అథిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివరాం ప్రసాద్ తో వారికి ఉన్న అనుబంధాన్ని ఆత్మీయతను గుర్తు చేసుకుని శివరాం ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ఉన్నటువంటి పరిస్థితులలో శివరాం ప్రసాద్ లాంటి ఉద్యమ నాయకుడు మన మధ్యలో లేకపోవడం అనేది శోచనీయమని వారు మన మధ్యలో లేకున్నను వారి ఆశయాలను మనము సాధించాలని శివరాం ప్రసాద్ ఆశయాలకు అనుగుణంగా టీఎస్ యుటిఎఫ్ ఎదుగుదలకు అంకితం కావాలని శివరాం ప్రసాద్ లేని లోటు తీర్చలేనిదని అన్నారు. ఒక వ్యక్తిగా ఒక ఉద్యమ నాయకుడిగా ఒక ఉపాధ్యాయుడిగా ఒక మానవతా వాదిగా శివరాం ప్రసాద్ ఆదర్శప్రాయుడని మనమందరం ఆయన ఆశయ సాధనకు టీఎస్ యుటిఎఫ్ అభివృద్ధికి కృషి చేయాలని ఆయనతో ఉన్నటువంటి అనుబంధాన్ని గుర్తుచేసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఉద్యమ నిర్మాణానికి శివరాం ప్రసాదులాంటి వ్యక్తి లేని లోటు పూడ్చలేనిదని యుటిఎఫ్ అభివృద్ధికి వారి అడుగుజాడల్లో నడవాలని వారు కోరారు.ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో సమాజానికి దిశా నిర్దేశం చేసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అలాంటి ఉపాధ్యాయులకు నాయకత్వం వహించే లక్షణాలున్నటువంటి శివరాం లేకపోవడం టిఎస్ యుటిఎఫ్ కు సమాజానికి తీరనిలోటని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మహబూబాద్ జిల్లా అధ్యక్షులు మురళి కృష్ణ , ప్రధాన కార్యదర్శి యాకూబ్, గార్ల మండల విద్యాశాఖ అధికారి పూల్ చంద్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నామ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి బద్రు, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు సుందర్ కుమార్ కుమార్, ప్రధాన కార్యదర్శి భాస్కర రావు, టిటిఎఫ్ బాధ్యులు శివ, వీరు టి పి టి ఎఫ్ బాధ్యులు బాలాజీ, పిఆర్టియు బాధ్యులు రమేష్, ఏటీఎఫ్ మండలబాధ్యులు కబ్బాకుల వెంకన్న, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్, టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నరసింహారావు, సమతా స్కూల్ డైరెక్టర్ సరోజినీ, సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సిఐటియు నాయకులు కందునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టంగా చదివినప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు

**గార్ల, ఫిబ్రవరి 17 (మనం ప్రతినిధి):**
విద్యార్థిని విద్యార్థులు కష్టంగా కాకుండ ఇష్టంగా చదినప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోవిందరావు అన్నారు. శుక్రవారంనాడు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్పోరట్స్ డే అండ్ ఫేర్వెల్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ విద్యార్థులు కలలు కనడమే కాకుండా వాటిని సాకారం కూడా చేసుకోవాలని కోరారు. విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివితే మంచి ఫలితం వస్తుందని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. జిల్లా స్థాయిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని తెలుపుతూ కళాశాల విద్యార్థిలు ఆకాష్, లహరి గత నెలలో జరిగిన జె.ఇ.ఇ మెయన్స్ అర్హత పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించారని పేర్కొన్నారు. సామాన్య విద్యార్థులతో అత్యుత్తమ ఫలితాలను తమ కళాశాల అధ్యాపకులు సహకారంతో సాధిస్తున్నామని వివరించారు. ముఖ్య అతిథులు రిటైర్డ్ ఐ .ఆర్. టి .ఎస్ .అధికారి భూక్య కస్నా నాయక్ మాట్లాడుతూ, భారతదేశ యువత అన్ని రంగాల్లో ముందు






ఉండి భారత దేశ గొప్పతనాన్ని చాటాలని పిలుపునిచ్చారు .మరో ముఖ్య అతిథి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు చదవటానికి అనేక రకమైన కోర్సులు ఉన్నాయని తెలుపుతూ ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థిని విద్యార్థులు తమకు నచ్చిన సైన్స్ మరియు కామర్స్, ఆరట్స్ ,ఫార్మసీ ,కంప్యూటర్ కోర్సులలో ప్రవేశం పొందవచ్చని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థ ఈ మార్గాల్లో వెళ్ళటానికి చక్కటి అవకాశం కల్పిస్తుందని వివరించారు .ఈ సందర్భంగా కళాశాల క్రీడా పోటీలలో విజయం సాధించిన వారికి, పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు మెమొంటోలను వారి చేతుల మీదుగా బహుకరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద వై అప్పయ్య ,మాజీ ఎం.పీ.పీ ,లాలు ,కళాశాల సీనియర్ అధ్యాపకులు ఆనంద్ కుమార్ ,డాక్టర్ కే సురేష్, జోగయ్య నాయక్, రవీందర్, సోమన్న ,టీ నాగేశ్వరరావు, డాక్టర్ యు శ్రీనివాస్, ప్రసాద్ రావు, సుజాత, పి నాగేశ్వరరావు ,స్రవంతి ,నాన్ టీచింగ్ స్టాప్ ,విమల, అంబేద్కర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆనందింప చేసాయి.

# కేసీఆర్ తెలంగాణకు వరం

**– జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు**

**మరిపెడ, ఫిబ్రవరి 17 (మనం న్యూస్):**
తెలంగాణలో కేసీఆర్ లాంటి నాయకుడు ఉండటం వరమని, ఎనమిదేళ్లలో తెలంగాణ రాష్టాన్ని దేశానికి దిక్సూచిగా మార్చిన నాయకుడు కేసీఆర్ అని అంతటి మహానాయకుడు నిండు నూరెళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని జిల్లా గ్రంథాల సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు ఆకాంక్షించారు. శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని మరిపెడ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అనునిత్యం ఏదో ఒకటి చేయాలన్న తపన, తెలంగాణను దేశంలోనే కాకుండా యావత్ ప్రపంచంలోనే గుర్తింపు పొందే స్థాయికి చేయాలన్న సంకల్పం ఉన్న నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్టం అభివృద్ది వైపు పరుగులు పెడుతుందని, రానున్న రోజుల్లో అన్ని రంగాల్లో దేశంలోనే నెం1గా తెలంగాణ మారుతుందన్నారు. అనంతరం నాయకులు కేక్ తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు గుగులోత్ రాంబాబు,



తేజావత్ రవీందర్ నాయక్, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు కాలునాయక్, సర్పంచ్లు భరత్, లక్ష్మి లక్పతి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు అజ్మీర రెడ్డి, పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షుడు జాటోత్ బాలాజీ,మున్సిపల్ వార్డ్ కౌన్సిర్లు కిషన్, శ్రీను, హతిరాం, తానంచర్ల ఎంపిటిసి రమేష్ నాయక్, నాయకులు అజ్మీర్ హరి, నారాయణ, మునేష్, వీరన్న, హనుమ నాయక్, నరేష్, తదితరులున్నారు.

# యువత స్వయం ఉపాధి పొందాలి

**– డోర్నకల్ యువనేత రవిచంద్ర, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు**

**మరిపెడ, ఫిబ్రవరి 17 (మనం న్యూస్):**
యువత స్వయం ఉపాధి పొంది ఆర్థిక స్థిరత్వం పొందాలని, ఉద్యోగంతో పాటుగా వ్యాపార రంగాల్లోను రాణించాలని డోర్నకల్ యువనేత డీఎస్ రవిచంద్ర, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు ఆకాంక్షించారు. శుక్రవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని కార్గిల్ సెంటర్లో షేక్ అమీన్, షేక్ సలీం సోదరులు నూతనంగా ఏర్పాటు చేసిన భాయ్ బిర్యాని పాయింట్ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత ఉద్యోగ అవకాశాల కొసం ప్రయత్నిస్తునే సోంతంగా ఉపాధి ఏర్పరుచుకోవాలన్నారు. తద్వారా సమయంతో పాటుగా సమాజంలో వృద్ధి పొందుతారన్నారు. ప్రజలకు నచ్చే మెచ్చే రీతిలో ఏర్పర్చిన వ్యాపార సముదాయలు లాభాలు తెచ్చి పెడతాయన్నారు. కరోనా అనంతరం యువత అధికంగా ఉపాధి వైపు మొగ్గు చూపడం



శుభపరిణామం అని, కరోనా యువత ఉద్యోగాలపై పెద్ద ప్రభావం చూపిందన్నారు. నైపుణ్యం కలిగిన ఉపాధితో ఆర్థిక స్వావలంబన పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు షేక్ మక్సూద్, భారాసా నాయకులు హుస్సేన్, మీరా హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు



**పెద్దవంగర, ఫిబ్రవరి 17 (మనం న్యూస్) :**
తెలంగాణ రథసారథి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు, శుక్రవారం రోజున కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా పెద్దవంగర ఎంపీడీవో కార్యాలయంలో మండల ఉపాధి హామీ ఉద్యోగులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఈసీ సురేష్, టి ఏ లు సుదగాని యాకయ్య, సుమన్, కంప్యూటర్ ఆపరేటర్ మహేందర్, ఫీల్ అసిస్టెంట్లు ఉపేందర్, హరీష్, వెంకటనారాయణ, విజయ, ఉమారాణి, సోమలక్ష్మి, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 19న ఉచిత నేత్ర వైద్య శిభిరం

**తొర్రూరు,**

**ఫిబ్రవరి 17 (మనం న్యూస్) :**
తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 19వ తారీఖున వరంగల్ జిల్లా కేందేశానికి చెందిన శరత్ నేత్ర వైద్యశాల సహకారంతో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు సంఘం అసోసియేట్ అధ్యక్షుడు మన్నూరు కోటయ్య, అధ్యక్షుడు ఇట్టే సోమారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎండి యాకూబ్ కోశాధికారి చెన్నూజు విజయకుమార్ ఒక సంయుక్త పత్రికాప్రకటనలో తెలిపారు. డివిజన్ కేంద్రంలోని తమ సంఘం కార్యాలయంలో ఆదివారం ఉదయం పదిగంటల నుండి మధ్యాహ్నం వొంటిగంట వరకు ఈ ఉచిత నేత్ర వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు .తొర్రూరు డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు విశ్రాంత ఉద్యోగులు, జర్నలిస్టులు, ఆరోగ్యశ్రీ కార్డుదారులు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని వారు కోరారు. ఈ శిబిరంలో ఎంపిక చేసిన నేతృ రోగులకు వరంగల్ లోని శరత్ నేత్ర వైద్యశాలలో ఉచితంగా కంటి ఆపరేషన్ నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు.

# కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్న బిఆర్ఎస్ నాయకులు



**పెద్దవంగర,**
**17 (మనం న్యూస్) :**
తెలంగాణ దశ దిశలను మార్చిన దర్శనికుడు కేసిఆర్ పుట్టినరోజు వేడుకలను టిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు, శుక్రవారం రోజున మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధినేత కేసిఆర్ జన్మదినం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహారెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు జాటోత్ నెహ్రూ నాయక్, మాజీ ఎఫ్ఎసిఎస్ వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, మండల పార్టీ ఉపాధ్యక్షులు కనుకుంట్ల వెంకన్న, జనగాం సత్యనారాయణ, బందు వెంకన్న, నాయకులు శ్రీరామ్ సుధీర్, బొమ్మరబోయిన రాజు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఎదునూరి శ్రీనివాస్, పడమటి తండా సర్పంచ్ ధరావత్ రాజేందర్, రైతు కోఆర్డినేటర్లు మల్లికార్జున చారి, శ్రీనివాస్ బోనగిరి లింగమూర్తి, అనపురం రవి, పసులేటి వెంకటరామయ్య, మండల యూత్ అధ్యక్షులు కాసాని హరీష్, మాజీ ఎంపిటిసి దంతాలపల్లి రవి, దంతాలపల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.